# నడిమికట్ట తేలింది..



చెరువు మధ్యలో ఉన్న నడిమికట్ట ఇదే

సోన్, జూన్ 1 : నిర్మల్ మండలం వెంగ్వా పేట్ చెరువు నడిమికట్ట తేలింది. విశాలమైన విస్తీర్ణంలో మూడు గ్రామాల పరిధిలో విస్తరించి ఉన్న ఈ చెరువు మూడు కాలాల పాటు నీటితో నిండి ఉంటుంది. ఈ సంవత్సరం మాత్రం ఎండలు ఉగ్రరూపం దాల్చడంతో చెరువులోని నీరు ఆవిరైంది. దీంతో దాదాపు దశాబ్దకాలం తర్వాత చెరువు మధ్యలో నీట మునిగి ఉండే నడిమికట్ట తేలి కన్పిస్తోంది. ఈ చెరువు వ్యాపించి ఉన్న మొత్తం విస్తీర్ణం సుమారు 250 ఎకరాలు కాగా.. దీనికింద ఆయకట్టు దాదాపు వెయ్యి ఎకరాలకు పైగా వ్యవసాయ పంటలకు ఈ చెరువు నీరే ఆధారంగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో చెరువు నడిమికట్ట తేలడం ఇటీవల కాలంలో ఎప్పుడు చూడలేదని పలువురు పేర్కొంటున్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి

బోథ్, జూన్ 1 : జీడిపల్లె మార్గంలోని పెద్దర్లగుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు నమలికొండ సంతోష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

భైంసా, జూన్ 1 : భైంసాలోని దక్షిణముఖ హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

దస్తురాబాద్,మే 1 : దేవునిగూడెం గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం పెద్ద హన్‌మాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు రాజేశ్ పంతులు స్వామి వారికి అభిషేకాలను నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మున్యాలలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నేడు పత్తి విత్తనాలు కొనుగోలు చేసుకోవాలి

తాంసి(భీంపూర్), జూన్ 1 : భీంపూర్ మండలంలోని పద్మావతి ఫెర్టిలైజర్, రాజ రాజేశ్వర ఫర్టిలైజర్, సాత్విక ట్రేడర్స్, గాదేవార్, ఎన్ఎల్‌వీ ఆగ్రో ఏజెన్సీస్, అర్లి(టీ)లోని షాపులో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి రాశి-659తోపాటు ఇతర పత్తి విత్తనాలు రైతులు కొనుగోలు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఒక ప్రకటనలో కోరారు. భూమి విస్తీర్ణాన్ని బట్టి విత్తనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పట్టా పాస్ పుస్తకం, ఆధార్ తీసుకొని వచ్చి విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని కోరారు.


## మద్యానికి బానిసై ఒకరి మృతి

ఎదులాపురం,జూన్ 1 : మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని కేఆర్‌కే కాలనీకి చెందిన గైక్వాడ్ మితున్(27) మద్యానికి బానిసై ఇంట్లో ఉరేసుకొని మృతి చెందినట్లు ఎస్ఐ విష్ణువరధన్ తెలిపారు. భవన నిర్మాణ రంగానికి సంబంధించిన పీవోపీ పని చేసే గైక్వాడ్ మితున్ గత కొంత కాలంగా మద్యానికి బనిసయ్యాడు. ఇదే క్రమంలో మద్యం మత్తులో శుక్రవారం రాత్రి ఇంట్లో దులానికి ఉరేసుకున్నాడు. శనివారం ఉదయం ఇంట్లో నుంచి కొడుకు బయటికి రాకపోవడంతో తలుపులు పగలగొట్టి లోనికి చూసే సరికి ఉరేసుకొని ఉన్నాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మితున్‌కు భార్య, ఒక కూతురు ఉన్నారు.

# లచ్చింపూర్(కే)కు నీళ్లు వచ్చాయి..




ట్యాంకర్ ద్వారా నీళ్లు అందిస్తున్న అధికారులు




మిషన్ భగీరథ నల్లాల ద్వారా నీళ్లు అందిస్తున్న అధికారులు

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 1 : మండలంలోని పోచంపల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన లచ్చింపూర్(కే)లో మే 31వ తేదీన నమస్తే తెలంగాణలో ప్రచురితమైన 'సిరికొండలో తాగునీటి కష్టాలు' కథనంపై అధికారులు స్పందించారు. లాల్‌టెక్డి గ్రామం నుంచి నీటి ట్యాంకు ద్వారా లచ్చింపూర్(కే)కు నీళ్లు అందిం చారు. అలాగే మిషన్ భగీరథ పైపులైన్ నీరు విడుదల చేశారు. గ్రామస్తులు మిషన్ భగీరథ ఏఈ జైపాల్, కార్యదర్శి స్వప్ననాయక్, నమస్తేతెలంగాణకు కృతజ్ఞతలు తెలిపారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు : ఏవో మహేందర్



తాంసి : లింగిలో విత్తన దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు



నార్నూర్ : తాడిహత్నూర్‌లో

తాంసి(తలమడుగు), జూన్ 1: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి మహేందర్ హెచ్చరించారు. శనివారం తలమడుగు మండలం సాయిలింగి గ్రామంలోని విత్తన దుకాణాలను మండల టాస్క్ ఫోర్స్ టీంతో కలిసి తనిఖీ చేశారు. పత్తి విత్తనాల స్టాక్ వివరాలు అడిగి తెలుసుకొని వివరాలు ఆరా తీశారు. రైతులకు అవసరమైన విత్తనాలను మాత్రమే అందించాలని సూచించారు. ఏఎస్ఐ సురేందర్, ఏఈవోలు రవీన, సౌజన్య, రమేశ్ ఉన్నారు.

**తాడిహత్నూర్‌లో..**

నార్నూర్, జూన్ 1 : తాడిహత్నూర్ మార్కెట్‌లోని ఫర్టిలైజర్ దుకాణంలో ఏవో రమేశ్ తనిఖీ చేశారు. విత్తనాలు, ఎరువుల నిల్వ వివరాలు తెలుసుకుంటు రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట వ్యాపారస్తులు ఉన్నారు.

**విత్తనాలు అందుబాటులో ఉంచాలి**

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 1 : రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయాధికారి కైలాష్ అన్నారు. శనివారం పొన్న ఎక్స్‌రోడ్, సిరికొండలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. దుకాణంలోని స్టాక్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూజ్‌గా విత్తనాలు విక్రయించొద్దన్నారు. విత్తనాలు కొన్న రైతులకు రసీదు ఇవ్వాలన్నారు. స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ విజయ్‌కుమార్, ఏఎస్ఐ రమేశ్, ఏవోలు ప్రవీణ్, ఉదయ్ కిరణ్ ఉన్నారు.

**సారంగాపూర్‌లో..**

సారంగాపూర్, జూన్ 1: మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను శనివారం వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కల్తీ విత్తనాలు అమ్మవద్దని, తప్పకుండా ఎరువులు, పురుగుల మందులు కొంటే రసీదు ఇవ్వాలని యజమానులకు సూచించారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ముస్తాబు

దస్తురాబాద్/భీంపూర్ ,జూన్ 1 : తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ వేడుకలకు దస్తురాబాద్, భీంపూర్‌మండలాల్లోని ప్రభుత్వ/ ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు ముస్తాబు అవుతున్నాయి. భీంపూర్ మండల కార్యాలయాల్లో పతాకావిష్కరణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. వేడుకలకు బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ హాజరవుతారని బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య తెలిపారు.

## ఘనంగా కిడ్స్ ఫన్ డే



ఎదులాపురం, జూన్ 1 : జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్‌లో హెల్త్ బోర్డు ఫర్ ఇండియా కమిటీ ఫర్ ఆదిలాబాద్, సహా తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కిడ్స్ ఫన్ డే ను నిర్వహించారు. సహా తైక్వాండో క్లబ్ మాస్టర్ అన్నారవు వీరేశ్, కమిటీ కన్వీనర్ సానియా తారాని తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు ట్రావెల్స్ బస్సులు పట్టివేత



మాట్లాడుతున్న ఎంవీఐ శ్రీనివాస్

ఎదులాపురం, జూన్ 1: నిబంధనలకు విరుద్ధంగా ట్రావెల్స్ యజమానులు వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎంవీఐ శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయంలో ఏఎంవీఐ మహేశ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా హైదరాబాద్ నుంచి గూడ్స్ తీసుకువస్తున్న నాలుగు బస్సులను ఉదయం రవాణా శాఖ అధికారులు పట్టుకున్నారు. మావల బైపాస్ వద్ద వాహనాలను తనిఖీ చేసి వాటిని సీజ్ చేసి బస్టాండ్‌లో భద్రపరిచారు. అనంతరం ఆర్టీవో కార్యాలయంలో యజమానులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం జిల్లాలో పత్తి విత్తనాల అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా బోరజ్ చెక్‌పోస్టు వద్ద కలెక్టర్ ఆదేశాల మేరకు నిత్యం వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు. అదేవిధంగా పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు బస్సులకు సంబంధించిన పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పించారు.

## తాగునీటి శుభ్రత

నార్నూర్, జూన్ 1 : గాదిగూడ మండలం లోకారి(బీ) గ్రామంలో శనివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో తాగునీటి బావిని శుభ్రపర్చుకున్నారు. బావిలోని నాచు, చెత్తాచెదరాన్ని తొలగించి శుభ్రం చేశారు. ప్రజలు అనారోగ్యం బారినపడకుండా ముందస్తుగా శుభ్రపర్చామని గ్రామపెద్దలు తెలిపారు.

## సంఘాలకు రుణాలు అందజేత

బోథ్, జూన్ 1 : బోథ్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్‌లో శనివారం రుణమేళా కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎం ప్రభుదాస్ చేతుల మీదుగా రూ.కోటి 50 లక్షలు రుణాలు సంఘ సభ్యులకు అందజేశారు. అనంతరం ఈ ఏడాది పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆర్ఎం చేతుల మీదుగా సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రాథోడ్ ప్రహ్లద్, బ్యాంక్ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

కుంటాల, జూన్, 1: కుంటాల మండలం ఓలా గ్రామంలోని ఉర్దూ మీడియం హైస్కూల్ ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు భైంసా పట్టణానికి చెందిన నవజాత శిశువులు, పిల్లల వైద్య నిపుణుడు బందెల నరేశ్ ఒక ప్రకటనలో తెలిపారు.


**కళ్యాణమస్తు**

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

**శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో**



రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

**వధువు కావలెను**

★రెడ్డి:28 Yrs, 5'10", B.Tech., MS, SWE, USA, 150 K P/A, 60 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి:26 Yrs, 6 Ft, MBBS, MD, Doctor, Well Settled గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★కాపు:27 Yrs, 5'10", MBA, SWE, Hyd, 17 Lakhs P/A, 30 Cr. ప్రాపర్టీ గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★విశ్వబ్రాహ్మిణ్:28 Yrs, 5'11", MBA, Team Leader, Hyd, 16 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999

★గౌడ: 28 Yrs, 5'10", B.Tech, SWE, Hyd, 14 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★ముదిరాజ్:27 Yrs, 5'8" B.Tech, SWE, Hyd, 90,000/- PM గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★హిందూ-మాల:28 Yrs, 5'8", B.Tech, SWE, Hyd, 14 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★హిందూ-మాదిగ:28 Yrs, 5'9", B.Tech., SWE, Hyd, 60,000/- PM గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★రజక CASTE NO BAR: 29 Yrs, B.Tech, SWE, Hyd, 24 Lakhs P/A, 40 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెండవ (పెళ్ళి)CASTE NO BAR: 36 Yrs, 5'9", B.Sc., SWE, Hyd, 40 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

**వరుడు కావలెను**

★రెడ్డి:26 Yrs, 5'4", B.Tech, MS, (USA), SWE, USA, 130 K P/A, Well Settled గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★రెడ్డి:25 Yrs, 5'5", M.Tech., SWE, 8 Lakhs P/A, Well Settled గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★కాపు:26 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 50,000/-PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★విశ్వబ్రాహ్మిణ్:26 Yrs, 5'4", B.Tech., M.S, USA, SWE, USA, 100K P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★బ్రాహ్మిణ్స్:24 Yrs, 5'6", B.Tech, SWE, Bangalore, 21 Lakhs P/A, Well Settled గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★ముదిరాజ్: 26 Yrs, 5'5", B.Tech., SWE, Hyd, 40,000/- PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★హిందూ-మాల: 29 Yrs, 5'4", B.Tech, MS, USA, SWE, USA, 100K P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★హిందూ-మాల: 27 Yrs, 5'4", B.Tech., SWE, Hyd, 12 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★CASTE NO BAR:27 Yrs, 5'4", B.Tech, MS, USA, SWE, USA, 30 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★యాదవ-CASTE NO BAR (రెండవ పెళ్ళి): 36 Yrs, 5'4", B.Tech., SWE, Hyd, 24 Lakhs P/A, Well Settled గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

**వధువు కావలెను**

★డైరెక్టు: కోమట్ల అమ్మాయి కావలెను: 1, 2 కొమట్ల అబ్బాయి 36, MSc., MEd ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం, M9HB, మునుగోడు రోడ్ నల్లగొండకు వ్రాయండి. 9121325068.

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

**మంచిర్యాల**
**మాదిగ వివాహ పరిచయ వేదిక**
ఫీజు: రూ. 1000/-
ఆదివారం ఉ.10.00 గంటల నుండి సా. 6.00 గంటల వరకు
తేది: 16-06-2024
నిర్వహణ: స్వప్న వివాహ వేదిక
ఫోన్: 9347046175




## ముక్కుతో టైపింగ్‌లో గిన్నిస్ రికార్డు

**25.66 సెకండ్లలోనే ఆల్ఫాబెట్స్ టైప్ చేసిన వినోద్ కుమార్**



న్యూఢిల్లీ, జూన్ 1: టైపింగ్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన వినోద్ కుమార్ చౌదరి (44) మరో సరికొత్త రికార్డు సృష్టించారు. కేవలం 25.66 సెకన్లలోనే ఇంగ్లిష్ ఆల్ఫాబెట్స్‌ను ముక్కుతో టైప్ చేసి గిన్నిస్ రికార్డు నెలకొల్పారు. 2023లో తాను సాధించిన రికార్డును తాజాగా తానే బద్ధలు కొట్టారు.


## చేతికి ఆరో వేలు!



లండన్, జూన్ 1: ఆరో వేలితో మన సామర్థ్యం మెరుగుపడుతుందా అని ఆలోచించిన శాస్త్రవేత్తలు రోబోటిక్ వేలు అమర్చి చూడగా ఆశ్చర్యకర ఫలితాలు వచ్చాయి. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలోని శాస్త్రవేత్తలు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఈ అధ్యయనంలో ఆరోవేలు నిజంగా మన సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడుతుందని కనుగొన్నారు.

# దక్షిణాఫ్రికాలో అధికార ఏఎన్‌సీకి షాక్

- పార్లమెంట్ ఎన్నికల్లో ఎదురుదెబ్బ
- 30 ఏండ్ల తర్వాత మెజార్టీ కోల్పోయిన పార్టీ



రాంఫోసా

జొహన్నెస్‌బర్గ్, జూన్ 1: దక్షిణాఫ్రికా పార్లమెంట్ ఎన్నికల్లో అధికార ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఏఎన్‌సీ) పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. తెల్లవారి వర్ణవివక్ష నుంచి దేశాన్ని విముక్తి చేసిన ఆ పార్టీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు చెప్పారు. శనివారం విడుదలైన చారిత్రక ఎన్నికల ఫలితాల్లో ఆ పార్టీ అధికారాన్ని కోల్పోయింది. తెల్లవారి పాలన అంతం చేసి అధికారం చేపట్టిన 30 ఏండ్ల అప్రతిహత ఏఎన్‌సీ పాలనకు ఆ దేశ ప్రజలు వీడ్కోలు పలుకుతూ విభిన్నమైన పాఠం చెప్పారు. బుధవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో మొత్తం 99 శాతం ఓట్ల లెక్కింపు పూర్తవ్వగా అధ్యక్షుడు రాంఫోసా నేతృత్వంలోని అధికార ఏఎన్‌సీకి కేవలం 40 శాతం ఓట్లు మాత్రమే దక్కాయి. ప్రధాన ప్రతిపక్షం డెమోక్రాటిక్ అలయెన్స్ 21 శాతం, ఏఎన్‌సీ నుంచి విభేదించి బయటకు వచ్చిన మాజీ అధ్యక్షుడు జాకబ్ జుమాకు చెందిక ఎంకే పార్టీకి 14 శాతం ఓట్లు, ద ఎకనమిక్ ఫ్రీడమ్ ఫైటర్స్‌కు 9 శాతం వచ్చాయి. విపక్షాలకు చెందిన 50 పార్టీలు ఈ ఎన్నికల్లో పోటీపడ్డాయి.

1994లో నెల్సన్ మండేలా నేతృత్వంలో అధికారం చేపట్టిన తర్వాత ఆ పార్టీ ఎన్నికల్లో ఓటమి చవిచూడటం ఇదో తొలిసారి. దేశంలో నెలకొన్న అసమానత, పేదరికం, విద్యుత్ సమస్య, నీటి సమస్య, విస్తృత స్థాయిలో నిరుద్యోగం, విచ్చలవిడిగా అవినీతి పెరగడానికి కారణమైన ఏఎన్‌సీకి బుద్ధి చెప్పేలా ప్రజలు సరైన తీర్పు చెప్పారని విపక్షాలు పేర్కొన్నాయి. ఈ ఎన్నికల్లో ఏఎన్‌సీ ఓడినా ఒక విధంగా పార్లమెంట్‌లో ఆ పార్టీయే పెద్దది. అయితే ఇతర పార్టీలతో కలిసి సంకీర్ణం ఏర్పరుచుకుంటే ప్రస్తుత అధ్యక్షుడు సిరిల్ రాంఫోసా అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశం ఉంది. పార్లమెంట్ ఎన్నికలైన 14 రోజుల్లోగా అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉంది.

## హమాస్‌ను అంతమొందించే వరకు యుద్ధం ఆగదు

- ఇజ్రాయెల్ ప్రధాని పునరుద్ఘాటన

జెరూసలేం, జూన్ 1: హమాస్‌ను తుదముట్టించేవరకు యుద్ధాన్ని ఆపబోమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మరోసారి స్పష్టం చేశారు. గాజాలో శాంతికి తాము సిద్ధమేనని ఇజ్రాయెల్ పేర్కొన్నట్టు అమెరికా ప్రకటించిన నేపథ్యంలో నెతన్యాహూ చేసిన ప్రకటన అయోమయంలోకి నెట్టింది. గాజాపై తాము కొనసాగిస్తున్న యుద్ధం హమాస్ అంతమయ్యే వరకు, వారి పరిపాలన, యుద్ధ సామర్థ్యాలను నిర్వీర్యం చేసే వరకు కొనసాగుతుందని నెతన్యాహూ తేల్చిచెప్పారు.

## మిషెల్ ఒబామాకు మాతృవియోగం


వాషింగ్టన్, జూన్ 1: అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఇంట విషాదం నెలకొన్నది. మాజీ ప్రథమ మహిళ, ఒబామా భార్య మిషెల్ తల్లి మరియన్ రాబిన్సన్ (86) శుక్రవారం కన్నుమూశారు. ఒబామా అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో (2009-17) మరియన్ రాబిన్సన్ శ్వేతసౌధంలోనే ఉన్నారు. ఒబామా ఇద్దరు పిల్లలు మాలియా, సాషా ఆమె సంరక్షణలోనే పెరిగారు.

## సునీతా విలియమ్స్ రోదసి యాత్ర మళ్లీ వాయిదా

కేప్ కెనావెరాల్, జూన్ 1: భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ మూడో రోదసి యాత్ర చివరి నిమిషంలో వాయిదా పడింది. లీకేజ్‌లు, రిపేర్ల కారణంగా గతంలోనూ రెండు మార్లు ఈ ప్రయోగం వాయిదా పడిన విషయం తెలిసిందే. శనివారం రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధం కాగా, కౌంట్ డౌన్ 3 నిమిషాల 50 సెకన్ల వద్ద హఠాత్తుగా నిలిచిపోయింది. బోయింగ్ చేపడుతున్న తొలి ఆస్ట్రోనాట్ ఫ్లైట్ ఇది. దీని ద్వారా సునీతా విలియమ్స్‌తోపాటు బారీ విల్‌మోర్ (61)ను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపేందుకు నాసా ఈ ప్రయోగాన్ని చేపట్టింది.

# పీవోకే విదేశీ భూభాగమే

- మా అధికార పరిధిలోకి రాదు
- కోర్టులో ఒప్పకున్న పాకిస్థాన్





ఇస్లామాబాద్, జూన్ 1: పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే) విదేశీ భూభాగమని పాకిస్థాన్ ఒప్పుకున్నది. పీవోకే తమ అధికార పరిధిలోకి రాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇస్లామాబాద్ హైకోర్టుకు వెల్లడించింది. మే 15న కశ్మీరీ కవి, జర్నలిస్ట్ అహ్మద్ ఫర్హాద్ షాను పాకిస్థాన్ ఇంటిలెజెన్స్ సంస్థలు రావల్పిండిలోని తన ఇంటి నుంచి కిడ్నాప్ చేశాయి. ఆయన పీవోకే ప్రజల హక్కుల పరిరక్షణకు, పాక్ మిలిటరీకి వ్యతిరేకంగా పోరాడుతుంటారు. దీంతో తన భర్త ఆచూకీని తెలపాలని కోరుతూ ఆయన భార్య ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ మొహ్సిన్ అఖ్తర్ కయానీ.. ఫర్హాద్ షాను కోర్టులో హాజరుపరచాల్సిందిగా ఆదేశించారు. అయితే, ఫర్హాద్ ప్రస్తుతం పీవోకేలో పోలీస్ కస్టడీలో ఉన్నాడని, కాబట్టి అతడిని ఇస్లామాబాద్ హైకోర్టులో తాము ప్రవేశపెట్టలేమని శుక్రవారం పాకిస్థాన్ అడిషనల్ అటార్నీ జనరల్.. కోర్టుకు తెలియజేశారు. కశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగం, సొంత కోర్టులు ఉన్నాయని, పాకిస్థాన్ కోర్టులు ఇచ్చే తీర్పులు విదేశీ కోర్టులు ఇచ్చినట్టుగానే పీవోకేలో కనిపిస్తాయని తెలిపారు. దీనిపై జస్టిస్ మొహ్సిన్ అఖ్తర్ కయానీ స్పందిస్తూ... పీవోకే విదేశీ భూభాగం అయితే పాకిస్థానీ మిలిటరీ, రేంజర్లు ఆ భూభాగంలోకి ఎలా అడుగుపెట్టారని ప్రశ్నించారు.

# నాగ్‌పూర్, ఢిల్లీ ఉష్ణోగ్రతలు తప్పు

- సెన్సార్లలలో లోపాలు ఉన్నాయి
- వెల్లడించిన వాతావరణ విభాగం

ఢిల్లీ, జూన్ 1: దేశంలో ఎండలు మండిపోతున్నాయి. అన్ని రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయి. అయితే, ఇటీవల ఢిల్లీ, నాగ్‌పూర్‌లో మాత్రం అసాధారణ రీతిలో ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. మే 29న ఢిల్లీలోని మంగేశ్‌పూర్‌లో ఏకంగా 52.9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయ్యింది. ఇది దేశచరిత్రలోనే అత్యధిక ఉష్ణోగ్రతగా అంతా భావించారు. అయితే, మరునాడే ఈ రికార్డును బ్రేక్ చేస్తూ గురువారం నాగ్‌పూర్‌లోని అంబాజరీ రోడ్డులో 56 డిగ్రీలు, సోనేగావ్‌లో 54 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇలా అసాధారణ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావడాన్ని వాతావరణ విభాగం సైతం అనుమానించి విచారణ జరిపింది. సెన్సార్లలలో లోపాల వల్లనే ఇలా అధిక ఉష్ణోగ్రతలు రికార్డయినట్టు గుర్తించింది. నాగ్‌పూర్‌లో నాలుగు ఆటోమెటిక్ వెదర్ స్టేషన్లను ఏర్పాటు చేయగా సోనేగావ్, అంబాజరీ రోడ్డులో అసాధారణ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని, మిగతా రెండు స్టేషన్లలో మాత్రం 44 డిగ్రీలు నమోదైనట్టు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. రెండు కేంద్రాల్లో సెన్సార్ సరిగ్గా పని చేయకపోవడం వల్లనే తప్పుగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని తెలిపింది. మరో వైపు ఢిల్లీలోని మంగేశ్‌పూర్‌లో కూడా 52.9 డిగ్రీల ఉష్ణోగ్రత తప్పుగా నమోదైందని కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు తెలిపారు. సెన్సార్ లోపం వల్ల 3 డిగ్రీలు ఎక్కువ ఉష్ణోగ్రత రికార్డయినట్టు వెల్లడించారు.





## వాట్సాప్‌లో ట్రేడింగ్ పేరుతో టోకరా

**9 కోట్లు పోగొట్టుకున్న వ్యాపారవేత్త**

నోయిడా, జూన్ 1: సైబర్ నేరగాళ్ల వలలో పడి నోయిడాకు చెందిన ఒక వ్యాపారి 9 కోట్లను పోగొట్టుకున్నాడు. నోయిడాలోని 40వ సెక్టార్‌లో నివసించే వ్యాపారవేత్త రజత్ బాత్రాను కొందరు సైబర్ నేరగాళ్లు తాము వాట్సాప్ గ్రూప్‌లో పంపిన లింక్‌లతో పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు వస్తాయని ఆశపెట్టారు.. దీంతో అతడు మే 27 వరకు 9.09 కోట్లను పెట్టుబడి పెట్టాడు. అయితే డబ్బులు డ్రా చేయడానికి ప్రయత్నించగా, అవి విత్‌డ్రా అవ్వకపోగా అతని ఖాతాను మూసేశారు. దీంతో మోసపోయానని తెలుసుకుని పోలీసులను ఆశ్రయించగా, సైబర్ నేరాగాళ్లు అతని ఖాతా బదిలీ కావాల్సిన 1.62 కోట్లను స్తంభింపజేశారు.

## కేరళను ముంచెత్తిన వానలు

- మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్
- విరిగిపడ్డ కొండ చరియలు, నీట మునిగిన పొలాలు

తిరువనంతపురం, జూన్ 1: నైరుతి రుతుపవనాల ప్రభావంతో కేరళలో కుండపోత వానలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో పలు చోట్ల కొండ చరియలు విరిగి పడ్డాయి. పంట పొలాలు నీట మునిగాయి. మధ్య, దక్షిణ జిల్లాల్లో వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయి. కొన్ని గంటల పాటు నిరంతరాయ వర్షం వల్ల కొన్ని చోట్ల ఇండ్లు, వాహనాలు, స్థానిక రహదారులు దెబ్బ తిన్నాయి. నలుగురి చనిపోయినట్టు వార్తలు వచ్చాయి. భారత వాతావరణ విభాగం శనివారం త్రిస్సూర్, మలప్పురం, కోజికోడ్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇడుక్కి, పాలక్కాడ్, వయనాడ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, మరో ఆరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరో వారం రోజుల పాటు రాష్ట్రంలో వర్షాల ప్రభావం ఉండొచ్చని తెలిపింది. ఇడుక్కి జిల్లాలోని మలంకార ఆనకట్టలో అయిదు షట్టర్లను ఎత్తివేశారు. రెమాల్ తుఫాను కారణంగా నైరుతి రుతు పవనాలు కాస్త ముందుగానే కేరళను తాకాయని వాతావరణ శాస్త్రవేత్తలు తెలిపారు.

## పుణే పోర్షే కేసు.. మైనర్ బాలుని తల్లి అరెస్ట్

పుణే: పోర్షే కారును విచక్షణారహితంగా నడిపి, ఇద్దరు టెకీల ప్రాణాలను బలి తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మైనర్ బాలుని తల్లిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్ కమిషనర్ అమితేశ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఆ మైనర్ బాలుని రక్త నమూనాలను ఆమె రక్త నమూనాలతో మార్చినట్లు నిర్ధారణ కావడంతో ఆమెను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం జువైనల్ హోంలో అబ్జర్వేషన్‌లో ఉన్న మైనర్‌ను అతని తల్లి సమక్షంలో దాదాపు ఓ గంటసేపు పోలీసులు విచారించారు.

## సీఆర్‌పీఎఫ్ డీఐజీ ఖజన్ సింగ్ డిస్మిస్

న్యూఢిల్లీ: సీఆర్‌పీఎఫ్ డీఐజీ ఖజన్ సింగ్‌ను కేంద్ర ప్రభుత్వం సర్వీస్ నుంచి డిస్మిస్ చేసింది. మహిళా సిబ్బంది ఆయనపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం మే 30న ఆదేశాలు జారీ చేసినట్టు సీఆర్‌పీఎఫ్ అధికారులు తెలిపారు.